# పత్రికా ప్రకటన

## విఎంఆర్డిఏ కు చెందిన రూ. 380 కోట్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన

- విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా పుష్ప ప్రదర్శన
- స్థానిక కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు
- కురుసుర పక్కన గాలిపటాల ఉత్సవం
- బాలల ప్రాంగణం లో జర్సీ ఉచిత చలన చిత్ర ప్రదర్శన

విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు,

విఎంఆర్డిఏ, డిసెంబర్ 27: ఈ నెల 28వ తేదీన విఎంఆర్డిఏ కు చెందిన సుమారు 380 కోట్ల విలువైన పనులకు , జీవీఎంసీ కి చెందిన 800 కోట్ల పనులకు రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపనలు గావిస్తారని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు శుక్రవారం ద్రోణమ్ రాజు శ్రీనివాస్ మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి పాత్రికేయులతో మాట్లాడారు. రూ.56.55 కోట్ల రూపాయలతో చేపట్టనున్న కైలాసగిరి అభివృద్ధి పనులకు, 88 కోట్లతో కాపులుప్పాడ లో 15ఎకరముల విస్తీర్ణం లో చేపట్టనున్న నేచురల్ హిస్టరి పార్క్ అండ్ మ్యూజియం , 40 కోట్ల రూపాయలతో బీచ్ ఫ్రంట్ నందు ఇంటెగ్రటెడ్ మ్యూజియం, 37 కోట్ల రూపాయలతో కైలాసగిరి పై నిర్మించనున్న ప్లానేటోరియమ్ పనులకు కైలాసగిరి పై శంకుస్థాపన గావిస్తారని తెలిపారు.

డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు 80 కోట్ల రూపాయలతో సిరిపురం నందు చేపట్టబోయే ముల్టీ లెవెల్ కార్ పార్కింగ్, 80 కోట్ల తో రాం నగర్ వద్ద చేపట్టనున్న వాణిజ్య సముదాయానికి 22.43 కోట్లతో మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లు, 42.34 కోట్ల తో పి.సి పి.ఐ.ఆర్ రహదారులకు శంకుస్థాపన గావిస్తారని తెలిపారు.

**విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా పుష్ప ప్రదర్శన**

విశాఖ ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణ గా నిలిచేలా డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు 22 ఎకరాల్లో 10 టన్నుల పుష్పాలతో 20 విదేశీ జాతులు, 25 స్వదేశీ జాతుల పుష్పాలతో 60 లక్షల రూపాయల ఖర్చు తో పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తూలిప్స్, ఆర్కిడ్స్, బర్డ్ ఆఫ్ పారడైస్ , లిల్లీలు తడియ్రు పుష్పా జాతులు ఉండగా ఇందులో పీకాక్, రోజ్ బంచ్, మిక్కీ మౌస్ వంటి మేజర్ నిర్మాణాలు చేపట్టడం జ్యగిందన్నారు.

**స్థానిక కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు**

విశాఖ ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తూ సుంరు 60 బృందాలతో 28, 29 తేదీలలో సాయంత్రం 4 నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో జానపద, భారత నాట్యం, కోలాటం కూచిపూడి, వెస్టర్న్ నృత్యలతో పాటు కామిడీ స్కిట్స్, మిమిక్రీ, డొనాల్డ్ డక్, ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలతో వినోదాన్ని అండిచనున్నట్లు తెలిపారు.

**కురుసుర పక్కన గాలిపటాల ఉత్సవం**

కురుసుర జలాంతర్గామి పక్కనే బీచ్ రోడ్ నందు 28 న 3 గంటలకు పతంగుల ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28, 29 తేదీలలో 60 రకాల గాలి పటాలను ఎగురవేయడం జరుగుతుందని, ఇందులో ముఖ్యంగా సూపర్మాన్, టైగర్, గణేశ్ గాలిపటాలు పెద్ద సైజ్ లో ఆకర్షించనున్నాయని ఉత్సాహం కలవారంతా ఈ పండగగు హాజరుకావాలని కోరారు.

**బాలల ప్రాంగణం లో జర్సీ ఉచిత చలన చిత్ర ప్రదర్శన**

విశాఖ ఉత్సవాల్లో భాగంగా డిసెంబర్ 29వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు చిల్డ్రన్ అరెనా నందు హీరో నాని నటించిన జెర్సీ చలన చిత్రాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నామని, అందరూ ఆహ్వానితులేనని, కుటుంబ సభ్యులతో తిలకించి వినోదాన్ని పొందాలని కోరారు.

కమిషనర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ నేచురల్ హిస్టరి పార్క్ మ్యూజియం ను దశల వారీగా పూర్తి చేస్తామని అన్నారు. దీనితో పాటు ప్లానిటోరియం ను కూడా హైబ్రిడ్ టెక్నాలజి తో నిర్మించి విశాఖను సైన్స్ సిటి గా, నాలెడ్జ్ సిటి గా మార్చుతామని అన్నారు. ఈ మ్యూజియం ల అధ్యాయనానికి మంగళూర్, కోల్కత్త వెళ్ళడం జరిగిందని, వారి సాంకేతిక సహకారం తో త్వరలోనే ఈ ప్రొజెక్టులను పూర్తి చేస్తామన్నారు.

జారీ: పి.ఆర్.ఓ., వి.ఎం .ఆర్.డి.ఏ

చుక్కవానిపాలెం

కమిషనర్  పి. కోటేశ్వర రావు

జారీ:  పి. ఆర్.ఓ, వి ఏం ఆర్ డి ఏ